

చేర్యాల : ఆకునూరులో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, భారీగా తరలివచ్చిన ప్రజలు

# సేవ చేసే అవకాశమివ్వండి

- సీఎం కేసీఆర్ దీవెనలతో అభివృద్ధి చేస్తా
- సొంత దవాఖానలో ఉచిత వైద్యం అందిస్తా
- జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మండలంలో విస్తృత ప్రచారం
- ఘన స్వాగతం పలికిన ప్రజలు



ఆకునూరులో చేపల వలతో 'పల్లా'కు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్‌లు

చేర్యాల, నవంబర్ 15 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేసేందుకు ప్రజలు తనకు అవకాశం ఇస్తే సీఎం కేసీఆర్ దీవెనలతో గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాంపూర్, కాశగుడిసెలు, ఆకునూరు, కొత్తదొమ్మాట, చుంచనకోట, వీరన్నపేట, మాసిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన బుధవారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఆప్కో రాష్ట్ర మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు జల్లి సిద్ధయ్య, ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం, రాష్ట్ర నాయకుడు ఉల్లెంగల ఏకానందం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం తదితరులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆకునూరు గ్రామానికి పల్లా రావడంతో గ్రామస్తులు తండోపతండాలుగా పీరీలు, గంగిరెద్దులు, బోనాలు, కోలాటం, మోకుముస్తాదులు, చేపల వలలు, డప్పుచప్పుళ్లతో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఘటకేసర్‌లోని తన సొంత దవాఖానకు జనగామ నియోజకవర్గ ప్రజలు తమ రేషన్‌కార్డు తీసుకుపోతే వారికి అన్ని వైద్య సేవలు అందుతాయన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు. మూడు గంటలు కరెంటు ఇస్తానంటున్న కాంగ్రెస్ పార్టీ కావాలో, 24గంటలపాటు ఉచితంగా నాణ్యమైన కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ కావాలో తేల్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. అసలు ఉద్యోగాలు ఇవ్వలేదని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే 18యేళ్లు నిండిన ఆడబిడ్డలకు ప్రతి నెలా రూ.3వేల పింఛను ఇవ్వనున్నారనని, భూమి లేని నిరుపేదలు చనిపోతే వారి కుటుంబాలను సైతం ఆదుకునేందుకు కేసీఆర్ బీమా పేరిట రూ.5లక్షలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇక నుంచి అన్ని కుటుంబాలకు రూ.400గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడంతోపాటు అన్నివర్గాల కార్మికులకు కేసీఆర్ భరోసా పేరిట రూ.15లక్షలతో దవాఖానలో వైద్యం చేయించనున్నట్లు తెలిపారు. తనను నాన్‌లోకల్ అంటున్న వ్యక్తి తనతో అభివృద్ధి చేయడంలో పోటీ పడాలని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పేరిట రాజకీయాలు చేసిన సదరు వ్యక్తికి సీఎం కేసీఆర్ రెవెన్యూ డివిజన్ ప్రకటించగానే నోరు మూతపడిందన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశం పూర్తి అయ్యిందని, ప్రభుత్వ ఏర్పాటు కాగానే జీవో తీసుకువచ్చి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు చీపురు రేఖామల్లేశ్‌యాదవ్, దినేశ్‌తివారి, షేక్‌ఫకీర్, సొంటిరెక్కల భిక్షపతి, కొండపాక భిక్షపతి, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్‌గౌడ్, సుధారాణి, ముచ్చెంతల వినోద, రంగు శివశంకర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాల బాలరాజు, షేక్ కమల్, శవల్ల కిష్టయ్య, అరిగె కనకయ్య, ఆది రాజు, భాస్కర్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సదానందం, నాయకులు కోతి దాసు, బోయిని రాజు, శనిగరం లక్ష్మణ్, పుప్పాల మహేందర్, పీ వెంకటేశ్, శవల్ల రాజయ్య, షేక్ అఖిల్, టీ సాగర్ పాల్గొన్నారు.



మరిగడి గ్రామస్తులతో మాట్లాడుతున్న పల్లా నీలిమ

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- 'పల్లా' సతీమణి నీలిమారెడ్డి
- పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం

జనగామ రూరల్, నవంబర్ 15 : ఎన్నికల అనంతరం సీఎం కేసీఆర్ నూతనంగా అమలు చేయనున్న పథకాలు అర్హులైన ప్రతి ఇంటికీ నెల రోజుల్లో అందిస్తామని జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి నీలిమారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని చీటకోడూర్, చౌడారం, మరిగడి గ్రామాల్లో పల్లా గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నీలిమారెడ్డి మాట్లాడుతూ పల్లా విజయం సాధిస్తే జనగామ నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తారన్నారు. ఇప్పటికే ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీ, ఇళ్లు, పింఛన్లు అందుతాయన్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తామన్నారు. చీటకోడూరు మాజీ ఎంపీపీ దూపటి రాజేశ్వరితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి పల్లా నీలిమారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, సర్పంచులు కొత్త దీపక్‌రెడ్డి, ముక్క రాజయ్య, ఇట్టబోయిన రజితాశ్రీనివాస్, లచ్చిరాం నాయక్, జడ్పీటీసీ నిమ్మతి దీపిక, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఎలబోయిన ఎల్లమ్మ కొమురయ్య, సలేంద్ర కొమురయ్య, సింగరి స్వప్నాప్రశాంత్, ఉపసర్పంచ్ చిట్టిమల్లి శ్రీలతాశ్రీనివాస్, నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట భిక్షపతి, ఆకుల సతీశ్, పంతుల ప్రభాకర్, నాయకులు పెద్దులు, రామకృష్ణ, రాజు, రైతుబంధు సమితి సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు గౌడ, విద్యార్థి సంఘం మద్దతు



బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్న ఎన్‌టీవీఎస్ నాయకులు

జనగామ చౌరస్తా, నవంబర్ 15 : గిరిజన తండాల్లో అభివృద్ధి సీఎం కేసీఆర్ ద్వారానే సాధ్యమైందని నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్‌టీవీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ అన్నారు. బుధవారం జనగామ జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎన్‌టీవీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామన్ననాయక్ పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో తండాలకు స్వర్ణయుగం వచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యక్రమంలో ఎన్‌టీవీఎస్ నాయకులు గుగులోత్ సంతోశ్‌నాయక్, చందులాల్, బోడ అశోక్, మధు, భాస్కర్, జానీ పాల్గొన్నారు.

**గౌడ సంఘం ఆధ్వర్యంలో..**

గీత కార్మిక సొసైటీలకు అనుమతులివ్వడంతోపాటు అడ్డ పన్ను, చెట్టు పన్నులు రద్దు చేసిన సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూతబడిన 103కల్లు దుకాణాలను తెరిపించి సీఎం కేసీఆర్ గౌడ కుటుంబాలకు ఉపాధి కల్పించారన్నారు. బీఆర్‌ఎస్‌కే ఈ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్‌ఎస్ అభ్యర్థులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం గౌడ సంఘం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజుగౌడ్, రమేశ్, విద్యాసాగర్, అంజయ్య, యాదగిరి, సుధాకర్, సంపత్‌కుమార్, సమ్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

జనగామ చౌరస్తా, నవంబర్ 15 : బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని 30వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమ, గుర్రం భూలక్ష్మీనాగరాజు, మల్లిగారి చంద్రకళా రాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తోపాటు ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో విస్తృత ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని 2వ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఇన్‌చార్జి కేశిరెడ్డి రాజేశ్‌రెడ్డి అన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లపల్లి సురేశ్, మోతె ఐలయ్య, చింతల మహేశ్, యాదగిరి, రాజేందర్, ప్రదీప్, వంశీకృష్ణ, దుర్గా ప్రసాద్, 3వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ మతినా, అబ్బాస్, అంబటి రాజయ్య, ఏదునూరి బుచ్చయ్య, సామల విష్ణుమూర్తి పాల్గొన్నారు.



2వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వాంకుడోత్ అనిత


## సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

- బీఆర్‌ఎస్ తరిగొప్పుల మండల అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి
- శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం

తరిగొప్పుల, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని, రైతును రాజుగా చూడాలనే లక్ష్యంతో రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రుణమాఫీ తదితర పథకాలను అమలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజుగౌడ్, సర్పంచులు దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, అర్జుల రమ, అమిరిశెట్టి వీరేందర్, బెల్లం రాజు, భూక్యా రవి, భూక్యా కమల, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్, తుపాకుల మంగ, బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మండల నాయకులు ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, అంకం రాజారాం, తాళ్లపల్లి పోచయ్యగౌడ్, భూస యాదయ్య, సాయిల్ల రాజు, యూత్ అధ్యకుడు మాల్యాల సుధీర్, ఖాతా టోని, వంగ బీమయ్య, బట్టు సురేందర్‌రెడ్డి, గౌలి సతీశ్‌గుప్తా, పైస ప్రేమ్‌కుమార్, నాగపురి సదానందంగౌడ్, బోయిని మల్లేశ్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమనులు పాల్గొన్నారు.

**'పల్లా' గెలుపే లక్ష్యంగా ప్రచారం..**

బచ్చన్నపేట : జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. కారుగుర్తుకు ఓటేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు పని చేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలని, అబద్ధాల కాంగ్రెస్‌ను నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు వడ్డేపల్లి మల్లారెడ్డి, కర్ణాల వేణుగోపాల్, షబ్బీర్, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, జావీద్, వినోద్, సిద్ధులు, పడిగెల కరుణాకర్‌రెడ్డి, ముశిని రాజుగౌడ్, స్వామి, జిల్లా సందీప్, వెంకట్, కరుణాకర్‌రెడ్డి, పరమేశ్వర్, తార, శ్రీధర్, మల్లేశం, భవాని, శశిధర్‌రెడ్డి, ఖలీల్, బాపురెడ్డి, కావ్యశ్రీరెడ్డి, రాజు, కాంసాని సిద్ధారెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్, మహేందర్‌రెడ్డి, బాలకృష్ణ, ఫిరోజ్, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బచ్చన్నపేట : పోచన్నపేటలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు